శ్యామల జయరామరెడ్డి

నాన్నగారి పార్కరు పెన్నుతో వ్రాసి చూడాలని గోపీ ఎన్నాళ్లనుంచో కలలు కంటూ ఉండేవాడు. తళతళ మెరిసే ఆ బంగారుకాపు చూస్తూంటే ఎంతో ముద్దొచ్చేది. కాని పెన్ను ముట్టుకొంటే నాన్నగారు తంతారని భయం. అందువల్ల దాన్ని తీసి వ్రాయటానికి భయపడేవాడు. ఎన్నాళ్లున్నా పార్కరుపెన్‌తో వ్రాయాలన్న కల కలగానే ఉండిపోయింది.

ఆరోజు మన ప్రధాన మంత్రి నెహ్రూ వస్తున్నాడని స్కూలుకి సెలవిచ్చారు. పార్కులో బహిరంగ సభకు పెద్దగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. గోపీ ప్రొద్దున్నే అన్నం తిని పార్కులోకి వచ్చాడు. గోపీ నాన్నగారు అక్కడే ఉండి కూలీల చేత పనులు చేయిస్తున్నారు. అందువల్ల గోపీ పార్కులో నుంచి పెద్ద బజారుకు వచ్చాడు. రోడ్డు రెండు ప్రక్కలా, కాంగ్రెసు జండాలు, తోరణాలు కట్టడం వల్ల బజారంతా క్రొత్తగా, అందంగా ఉంది. పోలీసు వాళ్లు గ్రూపులు గ్రూపులుగా మార్చింగ్ చేస్తూపోతున్నారు. గోపీకి వాళ్లను చూస్తుంటే ఉత్సాహం ఎక్కువైంది. కాస్సేపు వాళ్లను చూస్తూ వాళ్ల వెనకాలే వెళ్లాడు. మీటింగు జరిగేది నాలుగుగంటలకైనా అప్పుడే బజార్లన్నీ జనంతో నిండిపోయాయి. ఊరంతా ఎక్కడ చూసినా పల్లెటూరి క్రొత్తముఖాలు కనపిస్తున్నాయి. ఎప్పుడు చూసినా ఖాళీగా ఉండే కాఫీ హోటలు కూడా జనంతో కిటకిట లాడుతూంది. ఇవన్నీ చూస్తూ గోపీ ఊరంతా తిరిగాడు. మార్కెట



★ పార్కరు పెన్ను ★

మీద సైరను పన్నెండు కూసింది. గోపీకి ఆకలైంది. ఇంటికి వచ్చి అన్నం తిన్నాడు. అమ్మ "అలా ఊరంతా గాడిదలాగా తిరగకపోతే కాస్సేపు పండుకోరాదూ?" అని కేక లేసింది. గోపీకి నిద్రపట్టక పోయినా పడుకొన్నాడు అమ్మ భయంవల్ల. నాలుగు ఎప్పుడౌతుందా అని అనుకొంటూనే నిద్రపోయాడు.

మూడు గంటలకు అమ్మ గోపీని నిద్రలేపి కాఫీయిచ్చింది. గోపీ తొందర తొందరగా నాలుగు చెంబులు నీళ్లు పోసుకొన్నాడు. "డ్రాయర్లో బీరువా తాళం చెవులు తీసుకొని నీ బట్టలు తీసుకోరా" అన్నది అమ్మ ఏదోపని చేసుకొంటూ. గోపీ డ్రాయరు తెరిచాడు తళతళ మెరుస్తూ పార్కరుపెన్ను కనిపించింది. తొందరగా బట్టలు వేసుకొన్నాడు. కొత్తచొక్కా చక్కగా మెరుస్తూంది. "పార్కరు పెన్ను జేబులో పెట్టుకొంటే ఎలా వుంటుందో" అనుకొన్నాడు గోపీ. వెంటనే పెన్ను తీసి జేబులో పెట్టుకొన్నాడు. 'భలేగా ఉంది' అనుకొన్నాడు. వెంటనే ఒక ఆలోచన వచ్చింది.

"పెన్నుతో వ్రాయకుండా ఊరికినే, సరదాగా జేబులో పెట్టుకొని తిరిగితే ఏం చెడిపోతుందబ్బా" అనుకొన్నాడు. అందులో నాన్నగారు కూడా ఇంట్లో లేరు! ఈ ఆలోచన గోపీకి భలేగా నచ్చింది. ఇంతలో క్లాసుమేటు రాముడు పరుగెత్తుకుంటూ వచ్చాడు. "ఒరేయి గోపీ నెహ్రూగారు పెద్ద బజార్లు గుండా పార్కుకు వెళతాడట్రా. మనం బజార్లోనే చూద్దాం రా రా!" అన్నాడు ఒగర్చుకొంటూ గుక్క త్రిప్పుకోకుండా. వెంటనే ఇద్దరూ కలిసి పెద్దబజారుకు పరిగెత్తారు. పార్కరుపెన్ను ఎక్కడ పడిపోతుందో నని భయంతో జేబు ఒకచేత్తో పట్టుకొన్నాడు.

పెద్దబజార్లో జనం అప్పుడే గుంపులు కూడారు. రోడ్డుకు రెండు వైపులా గజానికొక పోలీసుచొప్పున నిలబడి జనం రోడ్డుమీదకు త్రోసుకు రాకుండా చూస్తున్నారు. ముందుకు పోవటానికి వీలు చిక్కలేదు. ఆ ఒత్తిడిలో రాముడు గోపీ చెయ్యి విడిచిపెట్టి జనంలో కలిసిపోయాడు. మళ్ళీ కనిపించలేదు.

గోపీ ఒక్కడే ముందుకు పోవాలని ప్రయత్నించాడు. కాని వీలు చిక్కలేదు. ఉండి ఉండి ఒక్కసారి వెనక నుంచి ఒక్కతోపు తోశారు. ఆ దెబ్బతో గోపీ ముందున్న ఒక మనిషి మీద పడ్డాడు. ఖాకీ చొక్కా, గళ్ళలుంగీ చుట్టుకొన్న ఆ మనిషి "కోన్ బే తూ?" అంటూ వెనక్కు తిరిగాడు. జనం వత్తిడిలో పార్కరు పెన్ను ఎక్కడ పోతుందోనన్న భయంతో ఎందుకు వచ్చానా అనుకొంటున్నాడు గోపీ. ఖాకిచొక్కామనిషి గోపీని చూసి జాలిపడ్డాడు. "ఇట్లా రా తమ్ముడూ! నాముందు నిలబడి చూద్దువుగాని" అన్నాడు యాసతో. గోపీ సంతోషంతో అతని ముందుకు వెళ్లి నిలబడ్డాడు. తనముందు మరెవ్వరూ లేనందువల్ల గోపీకి ఇప్పుడు బాగా కనిపిస్తూంది. వెనకనున్న ఖాకిచొక్కామనిషి గోపీ భుజం మీద చెయ్యివేసి నిలబడ్డాడు. గోపీ పార్కరు పెన్ను మీద చెయ్యి తియ్యలేదు.

రోడ్డుమీద పోలీసు కార్లు, మోటారుసైకిళ్ళు హడావిడిగా తిరుగుతున్నాయి. ఒక పోలీసువాను మీద లౌడ్‌స్పీకర్లు పెట్టి ప్రజలంతా రోడ్డు దిగి ప్రశాంతంగా ఉండమని విజ్ఞప్తి చేస్తున్నారు. జనంలోనుంచి 'పండిట్ నెహ్రూకి జై' అని నినాదాలు వినిపిస్తున్నాయి. నెహ్రూ ఇంకా రాడేమా అని గోపీ ఆలోచిస్తున్నాడు. ఇంతలో దూరంగా గోల ఎక్కువైంది. 'పండిట్ నెహ్రూకు జై' అని కేకలు మిన్నుముట్టాయి. వెంటనే ఒక పోలీసు వ్యాను, రెండుమూడు కార్లు వచ్చాయి. తరువాత ఒక

పగులగొట్టుచున్న తలనొప్పియా!

సారిడన్‌ను పుచ్చుకోండి

ఇప్పుడు కొత్త హైజీనిక్ ఫాయిల్ ప్యాకింగుయందు — బిళ్ల 1 అణా వంతున విక్రయించబడును. బాధ తగ్గించును - వదలించును - ఉత్తేజపర్చును.

జీపుకార్లో నెహ్రూ నవ్వుతూ ప్రజలకు నమస్కారం చేస్తూ నిలబడ్డాడు. గోపీకి ఉత్సాహం ఎక్కువైంది. రెండుచేతులూ పైకెత్తి 'నెహ్రూకి జై' అని అరిచాడు ఉత్సాహంగా. వెంటనే రకరకాల మిషన్లతో ఇంకొక జీపుకారు వచ్చింది. ముందుప్రక్క స్టాండుమీద ఒక పెద్ద కెమెరా ఉన్నది. ప్రక్కనే ఒక మనిషి నిలబడి కెమెరాలోంచి చూస్తున్నాడు.

కెమెరా నెహ్రూవైపుకు తిరిగివుంది. గోపీ ఉత్సాహంతో కెమెరా వైపు చూస్తున్నాడు. జనంలోనుంచి ఎవరో 'సినిమా తీస్తున్నార్రోయ్' అని అరిచారు. ఇంతలో జీపుకారు గోపీ ఉన్న చోటికి చాల దగ్గర్లోకి వచ్చింది. ఉన్నట్లుండి కెమెరా జనంవేపుకు తిరిగింది. మరో అరనిమిషానికి కెమెరావున్న జీపుకారు గోపీ ముందుగా దాటిపోయింది. కెమెరా క్లిక్ క్లిక్ క్లిక్ అని శబ్దంచేస్తూ కారుతోపాటు గోపీముందుగా పోయింది. తరువాత నాలుగైదు కార్లు వచ్చినై. అప్పటికప్పుడే జనం పార్కువేపుగా బయలుదేరారు. గోపీకూడ వెనక్కు తిరిగాడు. తనకుపిలచి చోటిచ్చిన ఖాకీ చొక్కా మనిషి కనిపించలేదు. ఇంటికి వెళ్దామని బయలుదేరాడు గోపీ. సగందూరం వచ్చాక చెయ్యి అప్రయత్నంగా జేబులోకి పోయింది. పార్కరుపెన్ను లేదు! గోపీగుండె ఆగిపోయింది. ఏం చేస్తాడు?—ఆజనంలో ఎవరు కొట్టేశారో? ముఖం వేలాడేసుకొని ఇంటిత్రోవ పట్టాడు.

ఆపూట గోపీకి అన్నంతిన బుద్ధి పుట్టలేదు. నాన్నగారు అడిగితే ఏమి చెప్పాలా అన్న భయం పట్టుకొంది. దేముడి దయవల్ల నాన్నగారు ఇంకా ఇంటికి రాలేదు. వస్తే ఏమంటారో? అరవైరూపాయల పెన్ను! 'అమ్మో' అనుకొన్నాడు గోపీ. అసలు తనదే బుద్ధితక్కువ. పెన్ను తీసుకెళ్లటమే తప్పు. అందులో అంత ఒత్తిడిగా ఉన్న జనంలోకి! నాన్నగారు రాగానే పెన్నుకోసం వెతుకుతారు. కనిపించకపోతే ఏమని చెప్పాలి?——తనే వెళ్ళి నాన్నగారికి అంతా చెప్పేస్తే? ఏమంటారో? ఏమన్నా సరే. తప్పు చేసింది తనుకాబట్టి తనే వెళ్ళి చెప్పాలి నాన్నగారికి. ఈ ఆలోచన మనసులోకి వచ్చేసరికి గోపీగుండె కొంతవరకు కుదటబడింది.

తొమ్మిది గంటలకు నాన్న ఇంటికి వచ్చారు. వెంటనే భోంచేసి గదిలోకి వెళ్ళిపోయారు. గోపీ ధైర్యంచేసి మెల్లగా గదిలోకి వెళ్ళి తలుపు నానుకొని నిలబడ్డాడు. పేపరు చదువుతూన్న వాళ్ళ నాన్న తలెత్తి చూశాడు.

"ఏం బాబూ?" అన్నాడు మృదువుగా.

గోపీ చెప్పలేకపోయాడు. తలొంచుకొని ఏడుస్తున్నాడు. నాన్న లేచివచ్చి గోపీతలని మురుతూ 'ఫరవాలేదులే చెప్పు బాబూ' అన్నాడు. గోపీ ఎలాగైతేనేం ధైర్యం చేశాడు.

"పెన్ను పోయిందండీ" అన్నాడు మెల్లగా.

"అంతేకద. రెండు రూపాయలు పెడితే ఇంకొకటి వస్తుంది. దానికింత భయమెందుకు."

"కాదండి, పార్కరు పెన్ను—"

నాన్న క్షణంసేపు నిశ్శబ్దంగా వున్నాడు. గోపీ ముందుగా వచ్చి నిజం చెప్పినందుకు సంతోషంతో పొంగిపోయాడు. చివరకు అన్నాడు,

"పోనీలే. ఏంచేస్తాం——" గోపీ వాళ్ళనాన్నను కౌగలించుకొని ఏడిచాడు.

గోపీ ఆ రాత్రి నిద్రపోయినంత గాఢంగా, సంతోషంగా మళ్ళెప్పుడూ నిద్రపోలేదు.

* * *

వారం రోజులు గడిచిపోయాయి. నాన్నగారు పెన్నుసంగతి ఏమీ ఎత్తలేదు. గోపీకూడ ఆ విషయం దాదాపు మర్చిపోయాడు. ఆ రోజు ఆదివారం. నాన్నగారు మ్యాటినీ సినిమాకు వెళ్ళివచ్చారు. ఆ రోజంతా ఎందుకో సంతోషంగా ఉన్నారు. మర్నాడు సాయంత్రం స్కూలునుంచి రాగానే గోపీని గదిలోకి పిలిచాడు. గోపీ వెళ్ళేప్పటికి వాళ్ళనాన్న ఏదో వ్రాసుకొంటున్నారు. గోపీ హఠాత్తుగా ఉలిక్కిపడ్డాడు నాన్నగారిచేతిలో ఉన్న కలం చూసి. అదే! – ఆ పోయిన పార్కరుపెన్ను! ఆ బంగారపు క్యాపు అచ్చం అదే! 'ఆశ్చర్యంగా ఉందే. ఎలా దొరికిందబ్బా' అనుకొన్నాడు గోపీ. కాని అడగటానికి ధైర్యం చిక్కలేదు. క్రొత్త పెన్నోమో అనుకున్నాడు మళ్ళీ. "ఇవ్వాళ సినిమాకు వెళ్దాం. త్వరగా భోజనంచేసి రెడీగా ఉండు" అన్నారు తలెత్తి.

★ పార్కరు పెన్ను ★

వెంటనే గోపీ పరుగెత్తుకుంటూ వెళ్ళాడు సంతోషంతో. వెళ్ళి అమ్మకు చెప్పాడు. అమ్మ అంతకు ముందే రెడీగా వుంది. గోపీ అరగంటలో తయారైనాడు. నాన్న, అమ్మ, తనూ, చెల్లాయి అందరూ గుఱ్ఱంబండి ఎక్కారు. సగందూరం పోయాక నాన్నగారు అమ్మవేపు చూసి "నాపెన్ను దొరికింది'' అన్నాడు. అమ్మ సన్నగా నవ్వి వూరుకుందిగాని ఎలా దొరికిందని అడగలేదు. గోపీ వుండలేక చివరికి అడిగాడు ఎలాదొరికిందని.

'తరువాత చెప్తాలే' అన్నారు. గోపీ మళ్ళీ మాట్లాడలేదు. బండి సినిమాహాలుముందు ఆగింది.

టిక్కట్లు తీసుకొని లోపలకు వెళ్ళాక కొంచెం సేపటికి బెల్ కొట్టి సినిమా మొదలుపెట్టారు. ముందు న్యూస్‌రీల్ చూపిస్తున్నారు. 'ఆంధ్ర దేశంలో ప్రధాని నెహ్రూ పర్యటన' అని పెద్ద అక్షరాలు తెరమీాద పడ్డాయి. వెంటనే జీపు కార్లోఉన్న నెహ్రూ కనిపించాడు. నవ్వుతూ ప్రజలకు నమస్కారం చేస్తున్నాడు. గోపీ పరీక్షగా చూశాడు. ఆ ఊర్లో జరిగిన ఊరేగింపునే చూపిస్తున్నారు. గోపీకి ఉత్సాహం ఎక్కువైంది. తను స్వయంగా చూసింది మళ్ళీ తెరమీాద చూస్తున్నాడు. అదుగో! నెహ్రూ! మళ్ళీ తను ప్రత్యక్షంగా చూస్తున్నట్లే ఉంది. ఆ పెద్ద బజారు, ఆ కార్లు అన్నీ తనకు బాగా గుర్తు! ఉన్నట్లుండి కెమెరా జనంవేపుకు తిరిగింది.

రోడ్డుప్రక్క నిలుచున్న జనాన్ని వరుసగా చూపిస్తున్నారు. వాళ్లలో చాలమంది తను ఎరిగినవాళ్ళే! అరెరె అదేమిటి? అక్కడ నిలబడిందెవరు? తను కదూ? నిజంగా అక్కడ ఉంది గోపీయే! తెరమీాద తన బొమ్మ! భలేగా ఉంది. అదుగో తనవెనుక నిలబడ్డ ఖాకిచొక్కా, గళ్ళలుంగీ మనిషి! తను ఉద్రేకం పట్టలేక 'నెహ్రూకి జై' అని చేతులెత్తి అరవటంగూడ స్పష్టంగా కనిపిస్తూంది! —— అరెరె అదేమిటి! ఖాకిచొక్కా మనిషి తన జేబులో చెయ్యి పెడుతున్నాడు! అదుగో ఏమిటో తీశాడు. -పెన్ను! "పార్కరుపెన్! వీడా దొంగ!—— నాన్నగారూ, నాన్నగారూ, మీా పెన్ను అదుగో! వాడు తీస్తున్నాడు దొంగవెధవ?" గోపీ ఉద్రేకంతో అరుస్తున్నాడు

గొల్లభామ పాలు

గడ్డతీపిపాలు

మీారు మొదటకోరతగినది

ఈ పాలనుగురించిన వివరముగల కరపత్రము, ఇంగ్లీషు, అరవము, తెలుగు లేక మళయాళములో కోరినవారికి పంపగలము.

నెస్లెల్సు, పి. ఓ. బాక్సు. 180, మదరాసు-4.

NMM/G/2D.

ఉత్తమ చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు

నీతిబోధలవల్ల ప్రయోజనం లేదు

భారతీయ చిత్రాల్లో కళా ప్రమాణాలను, శిల్ప ప్రమాణాలను అభివృద్ధి చేసేందుకు, ఉత్తమస్థాయినందుకున్న చిత్రాలను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం బహుమతులివ్వ నిశ్చయించి, ఉత్తమ చిత్రాలుగా నిర్ణయించబడిన వాటికి ఈ నెల పదో తేదీన బహుమతులు ప్రదానించింది.

బహుమతిప్రదానసభ న్యూఢిల్లీలోని నేషనల్ ఫిజికల్ ఆడిటోరియమ్‌లో జరిగింది. రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ బహుమతులందజేశారు. ఉత్తమ కథాచిత్రం బహుమతిని "శ్యాంచీ ఆయీ" అనే మరాఠీ చిత్రమూ, ఉత్తమ డాక్యుమెంటరీ బహుమతిని "మహాబలిపురం" చిత్రమూ పొందాయి. "శ్యాంచీ ఆయీ" నిర్మాత పి. కె. ఆత్రే, "మహాబలిపురం" నిర్మాత జగత్ మురారీ ఈ బహుమతులందుకున్నారు.

ప్రభుత్వానికీ, సినిమా పరిశ్రమకూ కొన్ని ఏళ్ళనుంచీ ఘర్షణ జరుగుతోంది. దేశంలో తయారయ్యే చిత్రాల నైతికస్థాయి దిగజారిపోతోందని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ప్రభుత్వం తమ పరిశ్రమమీద భరింపరాని పన్నులు వేసి అభివృద్ధిని అటకాయిస్తోందనీ, సెన్సార్‌షిప్ నిబంధనలను యిష్టంవచ్చినట్లు అమలు చేస్తోందనీ, రేడియోలో ఫిలిం సంగీతానికి తావులేకుండా చేసి తమ ప్రతిపత్తికి భంగం కలిగిస్తోందనీ ఫిలింపారిశ్రామికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘర్షణవల్ల ఉభయులమధ్యా స్పర్థలు నానాటికీ పెరిగి విపరీతచర్యలకు దారితీస్తున్నాయి. ఈ తరుణంలో భారత ప్రభుత్వం తమ సుహృద్భావానికి సూచనగా, ఉత్తమచిత్రాలను ప్రోత్సహించేందుకు ఏటేటా బహుమతులివ్వడానికి నిశ్చయించుకున్నది. ఈ బహుమతిప్రదానంవల్ల చిత్రనిర్మాతల్లో ఉత్తమ చిత్రాలు నిర్మించి బహుమతులుపొందాలనే ఆసక్తి కలిగి, కళా, శిల్పప్రమాణాలు అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని కేంద్ర ప్రచార శాఖామంత్రి డా॥ కేస్కార్ బహుమతి ప్రదాన సభలో ఉపన్యసిస్తూ ఆశించారు.

అయితే ఈ బహుమతులవల్ల చాల పరిమితప్రయోజనం మాత్రమే ఉంటుంది తప్ప, ఇంతలో చలనచిత్ర పరిశ్రమ యావత్తూ ఉత్తమస్థాయిని సాధించడానికి ఉన్ముఖం అవుతుందని గాని, పరిశ్రమకూ ప్రభుత్వానికీ స్నేహసంబంధాలు ఏర్పడతాయనిగాని ఆశించడం ఆధారరహితమే అవుతుంది. ప్రభుత్వం ఉత్తమ చిత్రాలను పరిగణించడానికి ముందంజ వేయడం ఎంత హర్షించదగినదైనప్పటికీ, అది కళ్ళనీళ్ళు తుడవడంగానే ఉండిపోతుంది.

రాష్ట్రపతి హెచ్చరిక

రాష్ట్రపతి బహుమానాలు అందజేసే సందర్భంలో ఉపన్యసిస్తూ, చలనచిత్రాల పట్ల ప్రభుత్వవైఖరిని విస్పష్టం చేశారు. సినిమా పారిశ్రామికులు ప్రజాహితం, దేశశ్రేయస్సు ప్రధానలక్ష్యంగా పెట్టుకుని పనిచెయ్యాలి. ప్రజాహిత చింతనకూ, వ్యాపారవిజయానికీ విధిగా విరోధం ఉండనవసరం లేదు. ప్రజాసేవకు పనికిరాని వ్యాపారవిజయం నిరర్థకం. సినిమా మహత్తరమైన సాధనం. పుస్తకాలకంటె, నాట

నాన్నగారు నవ్వుతూ గోపీని నోరు మూసి కూర్చోబెట్టాడు. గోపీ మళ్ళీ ఈ లోకంలోకి వచ్చాడు. వాళ్ళ నాన్న అమ్మతో చెపుతున్నాడు—

"నేను నిన్ననే మాట్నీ చూశాను. ఆ ఖాకీచొక్కా, గళ్ళ లుంగీ మనిషి గుజ్జంబండి వాడు. వాణ్ణి నేను చాలాసార్లు చూశాను. వెంటనే వెళ్ళి పోలీసు రిపోర్టు చేస్తే వాణ్ణి పట్టుకొచ్చారు. నాలుగు తన్నేటప్పటికి కలం ఎక్కడ కుదువ పెట్టాడో చెప్పాడు. నేను వెళ్ళి వెంటనే తీసుకొచ్చాను. పోలీసులు వాడిమీద కేసుపెట్టారు. దొంగ వెధవ! తప్పకుండా శిక్షపడుతుందనుకో! ఈ ఫిలిం మూలాన్నే మన పెన్ను మనకి దొరికింది." గోపీ నోరుతెరిచి సంతోషంగా వింటున్నాడు. ★

"శ్యాంచీ-ఆయీ" నిర్మాత పి. కె. ఆత్రేగారికి డా॥ రాజేంద్రప్రసాద్ స్వర్ణ పతకం ఇచ్చి గౌరవిస్తున్న దృశ్యం.